ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రంగారెడ్డి

5 జిల్లా వార్తలు

గురువారం 1 ఆగస్టు 2024

దరఖాస్తుల ఆహ్వానం

రంగారెడ్డి అర్బన్, జూలై 31 : ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఈడీఎం నాగభూషణం తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని, ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఈ నెల 15న ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు ఆవిష్కరణ పేరు, ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫొటోలు, 100 పదాలతో రాసి తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నంబర్ 9100678543 కు పంపాలని కోరారు. పేరు, వయస్సు ఫొటో, వృత్తి, గ్రామం, జిల్లా వివరాలు ఉండాలన్నారు.

ఆంధ్రజ్యోతి విజిట్

ఉమ్మడి జిల్లాలో విష జ్వరాలు కుదిపేస్తున్నాయి. ముసురు వర్షాలతో వాతావరణంలో నెలకొన్న మార్పులు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపాయి. పిల్లలు, పెద్దలు జ్వరాలతో వణికి పోతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. డెంగీ, టైఫాయిడ్, తదితర విష జ్వరాలతో జనం ఆసుపత్రుల వద్ద బారులు తీరుతున్నారు. వర్షాలు పడుతున్నాయన్న సంబరం కంటే జ్వరాలు సోకుతున్నాయనే ఆందోళనే ఎక్కువైంది. జలుబు, దగ్గు, తీవ్ర జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద జనం క్యూ కడుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు తీవ్ర జ్వరం, దగ్గు. జలుబు, తలనొప్పితో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. మరికొందరు తీవ్ర జ్వరం, కఫంతో ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందులు పడుతూ ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్‌లుగా చేరి రోజుల తరబడి చికిత్సలు పొందుతున్న తీరు 'ఆంధ్రజ్యోతి' విజిట్‌లో వెలుగు చూశాయి.


- దగ్గు, జ్వరం, జలుబుతో సతమతం
- రోగులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రులు
- భయపెడుతున్న డెంగీ, టైఫాయిడ్, డయేరియా
- ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు పెడుతున్న జనం



పరిగి: గైనకాలజీ ఓపీలో మహిళల క్యూ

జ్వరాల.. పంజా!

ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న జ్వర పీడితులు



భారీగా పెరిగిన ఓపీ..

సాధారణంగా నిత్యం సగటున 100-200 ఓపీ కేసులు వస్తుంటాయి. కానీ.. వారం రోజుల నుంచి సగటున 200-300 వరకు వస్తున్నాయి. ఇందులో 80శాతం విష జ్వరాలు, డెంగీ సంబంధిత కేసులే ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. నిత్యం వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి రోజూ 400 నుంచి 500 మంది వరకు ఓపీ రోగులు వస్తుంటారు. కాగా, 15 రోజులుగా ఆ సంఖ్య వెయ్యికి వరకు పెరిగింది. షాద్‌నగర్ ప్రభుత్వాసుపత్రిలో ఓపీ సంఖ్య 200 నుంచి 300కు పెరిగింది. ఇబ్రహీంపట్నంలోని రోజుకు 200 మంది వరకు ఓపీ చూస్తున్నారు. సాధారణ రోజుల కంటే 20 శాతం ఓపీ పెరిగింది. చేవెళ్ల, పరిగి, తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ సంఖ్య గణనీయంగా పెరిగింది. దారూరులో వారం రోజుల్లోనే ఇక్కడ 10 టైఫాయిడ్ కేసులు నమోదయ్యాయి.

రంగారెడ్డిలో డెంగీ కేసులు (2024 జనవరి నుంచి జూలై 30 వరకు)	
గ్రామీణ ప్రాంతాల్లో	: 04
మున్సిపాలిటీల్లో	: 11
జీహెచ్ఎంసీలో	: 42
మృతులు	: 01
మొత్తం	: 58

వికారాబాద్ జిల్లాలో జ్వరం కేసులు

నెల	డెంగీ	టైఫాయిడ్
జనవరి	01	00
ఫిబ్రవరి	01	04
మార్చి	02	05
ఏప్రిల్	01	06
మే	03	13
జూన్	07	22
జూలై	14	21
మొత్తం	29	71

ఆసుపత్రుల్లో.. అపరిశుభ్రత

పరిగి ఆసుపత్రిలోని మరుగుదొడ్డి అపరిశుభ్రంగా ఉండడంతో రోగులు ఇక్కట్లు పడుతున్నారు. తాండూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి మెయిన్ గేట్ లోనే దుర్వాసనతో కూడిన అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. రోగాలకు చికిత్స లభించాల్సిన చోటనే అపరిశుభ్రతగా ఉండడంతో రోగులకు వ్యాధులు తగ్గక పోగా, కొత్త రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



కొడంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

భయపెడుతున్న డెంగీ

ఉమ్మడి జిల్లాలో డెంగీ భయపెడుతుంది. ఒక్కసారిగా కేసులు పెరిగిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లోనే ఈ కేసులు నమోదు ఎక్కువగా ఉన్నాయి. జనవరి నుంచి ఇప్పటి వరకు రంగారెడ్డి జిల్లాలో మొత్తం 55 డెంగీ కేసులు నమోదయ్యాయి. అనధికారికంగా లెక్కలోకి రాకుండా ఉన్న కేసుల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. చేవెళ్ల మండలం చెన్‌వెల్లిలో ఒకే ఇంట్లో అన్నతమ్ముడికి డెంగీ జ్వరం సోకింది. చేవెళ్ల మండల కేంద్రంలోని పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రిలో చేర్పించారు. వారిలో మణీశ్వర్ (11) చికిత్స పొందుతూ మృతి చెందాడు. తమ్ముడు వర్షిత్ డెంగీ నుంచి కోలుకున్నాడు. ఫరూక్‌నగర్‌కు చెందిన ఫరహానా బేగం డెంగీతో ఇన్‌పేషెంట్‌గా చేరింది. వికారాబాద్ కమ్యూనిటీ ఆసుపత్రిలో ఇప్పటి వరకు ఇద్దరికి డెంగీ పాజిటివ్ రాగా వారికి అదే ఆసుపత్రిలోనే వైద్యం అందిస్తున్నారు. మర్పల్లిలో నలుగురికి డెంగీ సోకింది. యాచారంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 210 మందికి ఓపీ చూశారు. ఎక్కువగా వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న రోగులే అధికంగా ఉన్నారు. సాయంత్రం 5 గంటల తర్వాత వైద్యులు ఎవరూ ఉండటం లేదు. దీంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు.



మేడ్చల్ ప్రభుత్వాసుపత్రిలో ఓపీ విభాగం

(ఆంధ్రజ్యోతి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జ్వరాల తీవ్రత పెరిగింది. డెంగీ, టైఫాయిడ్‌తో ఎక్కువమంది ఆసుపత్రుల పాలవుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ముందుగా అప్రమత్తం కాకపోవడం, స్థానిక సంస్థల్లో దోమల నివారణ చేపట్టక పోవడంతో జ్వరాలు బాగా పెరిగాయి. రంగారెడ్డి జిల్లాలో జనవరి నుంచి ఇప్పటి వరకు 8,871 మందికి జ్వరాలు సోకినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వికారాబాద్ జిల్లాలో డెంగీ 29, టైఫాయిడ్ 71 కేసులు నమోదయ్యాయి. జ్వర పీడితుల్లో పిల్లలు ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు. మర్పల్లి ప్రభుత్వాసుపత్రిలో నెల రోజుల్లో 200 మంది వాంతులు, విరేచనాలతో చికిత్స కోసం వచ్చారు. వారిలో 35 మంది టైఫాయిడ్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందారు. మర్పల్లి, బూచన్‌పల్లి, గుర్రంగట్టుతండా, కురుగుంట గ్రామాల నుంచి జ్వరాలతో బాధపడుతున్న రోగులు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తున్నారు. శంషాబాద్, మహేశ్వరం ఆసుపత్రుల్లో విష జ్వరాలతో విలవిల్లాడుతున్నారు. మహేశ్వరంలో డయేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. కొందుర్గు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఓపీ ఎక్కువగా నమోదవుతుంది. గొంతునొప్పి, దగ్గు, జలుబులతో రోగులు వస్తున్నారు. చౌదరిగూడ పీహెచ్‌సీ ఉపకేంద్రానికి జలుబు, దగ్గు, మోకాళ్ల నొప్పులు, లివర్ సమస్యతో ఎక్కువగా వస్తున్నారు. కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో అధికంగా టైఫాయిడ్, మలేరియా, అతిసారతో ఇబ్బందులు పడుతున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. ఇది వరకు జ్వరాల వార్డుల్లో పడకలు ఖాళీగా ఉండేవి. ప్రస్తుతం ఆసుపత్రుల్లోని జ్వరాల వార్డుల్లో పడకలు ఖాళీగా లేకుండా

మిగతా 7వ పేజీలో...



ఆమనగల్లు ఆస్పత్రికి వచ్చిన వృద్ధులు, గిరిజనులు

రంగారెడ్డి జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి జూలై 30 వరకు నమోదైన వ్యాధుల వివరాలు

వ్యాధులు	జనవరి	ఫిబ్రవరి	మార్చి	ఏప్రిల్	మే	జూన్	జూలై	మొత్తం
డయేరియా	91	86	68	83	116	116	96	602
జ్వరాలు	1,462	1,351	1,405	1,270	1,159	1,132	1,092	8,871
తీవ్రమైన శ్వాసకోస	74	28	08	06	08	04	07	133
స్వైన్‌ఫ్లూ	00	00	00	00	01	00	01	02



యాచారంలోని పీహెచ్‌సీకి వైద్యం కోసం వచ్చిన రోగులు

వైద్య సిబ్బంది కొరతతో ఇబ్బందులు..

రంగారెడ్డి జిల్లా కొందుర్గు ఆసుపత్రిలో ప్రస్తుతం ఒకే డాక్టర్ విధులు నిర్వహిస్తున్నాడు. ఇద్దరు స్టాఫ్ నర్సులకు గాను ఒక్కరు కూడా లేరు. ఫస్ట్ ఏఎన్ఎంలు కూడా లేరు. కొత్తూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరికి ఒక డాక్టరే ఉన్నారు. షాబాద్ మండలం చందనవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టరే లేరు. ప్రస్తుతం ఇక్కడ డిప్యూటీ డీఎంహెచ్‌వో దామోదర్ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొయినాబాద్ పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్ లేరు. దీంతో రక్త పరీక్షలకు ప్రైవేట్ డయోగ్నస్టిక్ సెంటర్లకు వెళుతున్నారు. చేవెళ్లలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మొత్తం పది మంది వైద్యులు ఉండాల్సి ఉండగా కేవలం ఐదుగురు వైద్యులు మాత్రమే ఉన్నారు. పూడూరు పీహెచ్‌సీలో కూడా డాక్టర్లు, సిబ్బంది విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్నారని రోగులు చెబుతున్నారు. కులకచర్ల పీహెచ్‌సీ ఇద్దరు డాక్టర్లకు ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. మోమిన్‌పేట్ ప్రభుత్వాసుపత్రిలో ఒకే వైద్యురాలు విధులు నిర్వహిస్తున్నారు. తాండూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు, సిబ్బంది కొరత నెలకొంది.

కురుస్తున్న వర్షాలు.. లోపించిన పారిశుధ్యం

వర్షాలు కురుస్తుండటంతో పారిశుధ్యం లోపించింది. దోమల ఉధృతి పెరిగింది. దీంతో అదునుగా కాచుకుని కూర్చున్న సీజనల్ వైరస్‌లు తిరిగి విజృంభిస్తున్నాయి. జలుబు, ముక్కు నుంచి నీరు కారడం, దగ్గు, జ్వరం వంటివి వేదిస్తున్నాయి. పట్టణాల్లో మురుగు కాల్వలను సరిగా శుభ్రం చేయక పోవడంతో దోమలు పెరుగుతున్నాయి. గ్రామాల్లో మురుగు కాల్వల నిర్మాణాలు సరిగా లేవు. ఎక్కడ పడితే అక్కడ మురుగు నీరు నిలుస్తోంది. ప్రతీ శుక్రవారం డ్రైడే నిర్వహించాల్సి ఉండగా ఇది ఎక్కడా అమలు కావడం లేదు.



మందుల కొరత

పరిగి ఆసుపత్రిలో మందుల కొరత కారణంగా బయటకు రాస్తున్నారు. కులకచర్ల ప్రభుత్వాసుపత్రిలో మందుల కొరత తీవ్రంగా ఉంది. రెండు నెలలుగా మందల సరఫరా కావడం లేదు. రెండు రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వికారాబాద్ ఆసుపత్రిలో అత్యవసర మందులు అందుబాటులో లేవు. దీంతో వైద్యులు బయట మార్కెట్ నుంచి వాటిని తెప్పించి వాడుతున్నారు. తాండూరు అంబులెన్స్ ఉన్నా.. షెడ్డుకే పరిమితమైంది.



మొయినాబాద్ పీహెచ్‌సీలో ఖాళీగా ఉన్న ఆయుష్ డాక్టర్ కుర్చీ

రంగారెడ్డి జిల్లాలో నాలుగేళ్లుగా నమోదైన వ్యాధులు

సంవత్సరం	డయేరియా	జ్వరం	శ్వాసకోస	స్వైన్‌ఫ్లూ
2021	803	4,573	1,003	108
2022	05	15,345	09	04
2023	1,264	17,552	826	79
2024	602	1,092	133	02
మొత్తం	2,674	38,562	1,971	193

స్కిల్ యూనివర్సిటీ శంకుస్థాపనకు ఏర్పాట్లు పూర్తి

- నేడు సీఎం చేతుల మీదుగా శ్రీకారం
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, కార్పొరేషన్ల చైర్మన్లు, మాజీ ఎమ్మెల్యేలు

కందుకూరు, జూలై 31: రాష్ట్ర ప్రభుత్వం కందుకూరు మండలం మీర్కాన్‌పేటలో నెలకొల్పనున్న వృత్తి విద్యా నైపుణ్య (స్కిల్) విశ్వ విద్యాలయం, ఐటీఐ,ఏసీటీ స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాలకు గురువారం సాయంత్రం 4గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. దీంతో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మీర్కాన్‌పేట రెవెన్యూ పరిధిలో 57 ఎకరాలలో నిర్మించనున్న విశ్వవిద్యాలయ స్థలాన్ని, మహేశ్వరం నియోజకవర్గం నుండి వచ్చే ప్రజలతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడడానికి ఏర్పాటు చేస్తున్న సభావేదికను జిల్లా కలెక్టర్ శశాంక బుధవారం పరిశీలించారు. ఆయన వెంట టీజీఐఐసీ జోనల్ అధికారి శ్రావణ్‌కుమార్, డీఈ పవార్, ఆర్డీవో సూరజ్‌కుమార్, తహసీల్దార్ కె.గోపాల్, విద్యుత్ డీఈ రాజారాంరెడ్డి, ఏడీ కేవీఎస్ రెడ్డి, ఏఈ రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



మీర్కాన్‌పేటలో సీఎం సభా వేదికను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శశాంక

నెట్ జీరో సిటీ, స్కిల్ యూనివర్సిటీతో మరింత అభివృద్ధి

- రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ ఎమ్మెల్యేలు

నెట్‌జీరో సిటీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, తీగల కృష్ణారెడ్డిలు అన్నారు. గురువారం సీఎం శంకుస్థాపన చేయనున్న ప్రాంతాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీర్కాన్‌పేటలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి భూములు ఇచ్చిన ప్రతీ రైతుకు ఎకరానికి 121గజాల చొప్పున ఇంటి స్థలాన్ని కేటాయించనున్నట్లు తెలిపారు. దీనికి మీర్కాన్‌పేట, పంజగూడ. తిమ్మాయపల్లి రెవెన్యూలో సుమారు 600ఎకరాల భూమిని కేటయించినట్లు తెలిపారు. ఇక్కడ సుమారు 12వేల మంది కుటుంబాలకు మౌలిక వసతులను కల్పించడానికి సీఎం రేవంత్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. మీర్కాన్‌పేట పరిసర గ్రామాల ప్రజలు నగరానికి వెళ్లేందుకు ఇక్కడి నుండి కొంగరకలాన్ ఔటర్ రింగ్‌రోడ్డు వరకు రెండువందల ఫీట్ల రోడ్డు వేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. దీంతో పాటు హెచ్ఎండీఏ తరహాలో వెంచర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతం మరో కోకాపేటలాగా అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాక సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, ప్రచార కార్యదర్శి సరికొండ మల్లేష్, బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత నర్సింహ్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మాజీ వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మీర్కాన్‌పేట మాజీ సర్పంచ్ నర్సింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ అఫ్జల్‌బేగ్, వెంకట్‌రాంరెడ్డి, కె.పాండురంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సభావేదిక ఏర్పాటుపై ఆర్డీవో సూరజ్ కుమార్‌తో మాట్లాడుతున్న చల్లా నర్సింహారెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తీగల అనితారెడ్డి

క్యాబ్ డ్రైవర్ల సమస్యను పరిష్కరించాలి


- శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కొనసాగుతున్న నిరసన

శంషాబాద్ రూరల్, జూలై 31(ఆంధ్రజ్యోతి) : ఇతర రాష్ట్రాలకు చెందిన క్యాబ్‌లకు అనుమతివ్వొద్దని, తమ సమస్యను పరిష్కరించాలని క్యాబ్ డ్రైవర్లు కోరుతున్నారు. ఈమేరకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో క్యాబ్‌డ్రైవర్లు చేపట్టిన ఆందోళన, నిరసన కార్యక్రమం బుధవారం రెండో రోజు కొనసాగింది. వారు మాట్లాడుతూ కొందరు వ్యాపారస్తులు ఇతర రాష్ట్రాల నుంచి క్యాబ్‌లను తీసుకొచ్చి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో నడిపించి మా కపుడు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇంతకుముందు జీఎంఆర్ అధికారులుకు, పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని డ్రైవర్లు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే క్యాబ్‌లపై అధికారులకు, ఓలా ఉబెర్ యాజమాన్యాలకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని, అందుకోసమే ఆందోళన చేస్తున్నామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు చెందిన క్యాబ్‌లకు ఎయిర్‌పోర్టులోకి అనుమతి రద్దుచేసే వరకు పోరాటం ఆగదని క్యాబ్ డ్రైవర్ల యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. సమస్య పరిష్కారమయ్యేంత వరకూ పోరాటం కొనసాగిస్తామని, అధికారుల నిర్లక్ష్యంతో స్థానిక క్యాబ్ డ్రైవర్లు రోడ్డునపడే పరిస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే క్యాబ్‌లను నిషేధించే వరకు ఎయిర్‌పోర్టులో క్యాబ్‌లు తిరగవని చెప్పారు. సమస్య పరిష్కారం కాకపోతే ముందు ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



శంషాబాద్ ఎయిర్‌పోర్టులో నిరసన వ్యక్తం చేస్తున్న క్యాబ్ డ్రైవర్లు

ఫార్మాసిటీ రద్దుపై సీఎం రేవంత్ స్పష్టమైన ప్రకటన చేయాలి



బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, జూలై 31: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫార్మాసిటీ రద్దు చేస్తామని, భూములను తిరిగి రైతులకిచ్చేస్తామని నాయకులు పదే పదే ప్రకటనలు చేశారని, దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మీర్కాన్‌పేటలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి నేడు (గురువారం) సీఎం రేవంత్‌రెడ్డి భూమి పూజ చేయనున్నందున ఫార్మాసిటీపై ప్రభుత్వ విధానమేంటనేది ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇక్కడ ఫార్మా క్లస్టర్లని, ఫార్మా విలేజ్‌లతో పాటు ఐటీ కంపెనీలు, టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేస్తారని పలు రకాలుగా ప్రకటనలు వెలువడుతున్నాయని, ఇవి ప్రజల్లో గందరగోళాన్ని రేకెత్తిస్తున్నాయని.. అందుకే ప్రభుత్వ నిర్ణయమేంటనేది స్పష్టత నీయాల్సి ఉందన్నారు. అంతేగాకుండా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు ఉపయోగపడేలా ప్రభుత్వ దవాఖాన, మెడికల్ కళాశాల నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వం మీర్కాన్‌పేటలో శంకుస్థాపన చేసిందని, వాటి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, నాయకులు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్చ బాష తదితరులు ఉన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



అధికారికి వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మేడ్చల్ జూలై 31(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ కళాశాలలు, గురుకుల హాస్టల్స్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ శాఖల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ.. గురుకుల హాస్టల్స్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అద్దె భవనాల్లోని హాస్టల్స్ విద్యార్థులకు కాస్మొటిక్స్, దుప్పట్లు, గిన్నెలు, గ్లాసులు, కంప్యూటర్స్, ఆట వస్తువులు ఇవ్వాలన్నారు. ఒక్కో వార్డెన్ రెండు నుంచి మూడు హాస్టళ్ల ఇన్‌చార్జిలుగా ఉన్నారని, ఖాళీగా ఉన్న వార్డెన్ వర్కర్ల పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో శ్యాంరావు, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి


రొంపల్లి గ్రామ అధ్యక్షుడు నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న బక్కని నర్సింహులు

వికారాబాద్, జూలై 31: తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పునర్నిర్మాణమే ధ్యేయంగా ప్రతీ కార్యకర్త, నాయకుడు కష్టపడాలని పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు అన్నారు. బుధవారం వికారాబాద్‌లో నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, పేదల సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు ఉపాధి కల్పించారన్నారు. ఎంతో మంది నాయకులు ఎన్నో ప్రయోజనాలు పొంది, పదవులు అనుభవించి పార్టీ మారినా, కార్యకర్తలు పార్టీకి వెన్నెముకగా నిలిచారన్నారు. త్వరలో జరగబోయే సభ్యత్వ నమోదులో గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేస్తామన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడుతున్న రొంపల్లి గ్రామ అధ్యక్షుడు నరసింహారెడ్డిని నర్సింహులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉప్పరి ప్రసాద్, పండు, బంతారాం నర్సింలు, జంగయ్య జకిల్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

జ్వరాల.. పంజా!

(ఐదో పేజీ తరువాయి)


వికారాబాద్ ప్రభుత్వాసుపత్రిలో నిండిపోయిన బాలింతలు, రోగులు

జ్వర పీడితులతో నిండిపోతున్నాయి. మేడ్చల్, శామీర్‌పేట, ఘట్‌కేసర్‌లలోని ప్రభుత్వాసుపత్రుల్లో ఓపీ (అవుట్ పేషెంట్) విభాగంలో ఇది వరకైతే ప్రతి రోజు 500 నుండి 700 వరకు బయటి పేషంట్లుగా చికిత్సలు పొందే వారు. ప్రస్తుతం ఓపీలో చికిత్సలకు వచ్చే వారి సంఖ్య వెయ్యికి పైగా పెరిగింది. మంగళవారాల్లో నేతే ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటున్నదని ఆసుపత్రి వర్గాలు పేర్కొంటున్నాయి.

సమయానికి రాని డాక్టర్లు

పరిగి కమ్యూనిటీహెల్త్ సెంటర్‌లో సిబ్బంది విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వ్యక్తమవుతోంది. ఈ ఆసుపత్రిలో పది మంది డాక్టర్లకు మంగళవారం ఐదుగురే విధులకు హాజరయ్యారు. పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 113 మంది రోగులు వచ్చారు. డాక్టర్ ఉదయం 9 నుంచి 11 గంటల వరకు డాక్టర్ ఓపీ చూసుకుని వెళ్లిపోయారు. డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయం నుండి ఫోన్ వచ్చిందంటూ డాక్టర్ అక్కడకు వెళ్లారు. ఆ తర్వాత వచ్చిన రోగులకు ఏఎన్‌ఎంలు, అటెండర్లే బీపీ పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చి పంపించారు. పరిగి ఆసుపత్రి వైద్యులు ఉదయం 9 గంటలకు రావాల్సిన డాక్టర్లు 11గంటలకు వచ్చారు. అప్పటి వరకు వచ్చిన రోగులకు ఫార్మసిస్ట్ చికిత్స అందించి పంపించారు. మొయినాబాద్ ఆయుష్ క్లినిక్ అధికారులు అందుబాటులో లేరు.

ఎవరూ పట్టించుకోవడం లేదు

నాకు, నా భార్యకు వాంతులు, విరేచనాలు కావడంతో దోమ పీహెచ్‌సీకి వెళ్లాం. అక్కడ ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నాం. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మందులు కూడా లేవని చెబుతున్నారు.

- అటికే హన్మయ్య, రోగి, బాసుపల్లి ,దోమ మండలం


కొడంగల్: సీజనల్ వ్యాధుల కారణంగా ప్రభుత్వాసుపత్రిలో క్యూలో నిలిచిన రోగులు


పెద్దేముల్ పీహెచ్‌సీలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఏఎన్‌ఎంలు

డాక్టర్లు విసుక్కుంటున్నారు

చేవెళ్లలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సరైన వైద్యం అందడం లేదు. వైద్యం కోసం వెళితే విసుక్కుంటున్నారు. డాక్టర్స్ వచ్చి ఒకరిద్దరిని చూసి గదిలోకి వెళుతున్నారు. డాక్టర్ లేని సమయంలలో నర్సులే రోగానికి తగ్గట్టుగా ఇంజక్షన్ చేస్తున్నారు. బీపీ టాబ్లెట్స్ అందుబాటులో ఉండటం లేవు. రెండు నెలలుగా ఆసుపత్రి చుట్టూ తిరుగుతున్నాను. 5 ఎంజీ టాబ్లెట్ అవసరం అయితే.. 2.5 ఎంపీ టాబ్లెట్ ఇచ్చి పంపారు.

- విఠలయ్య, చేవెళ్ల గ్రామం

మెరుగైన సేవలు అందిస్తున్నాం.



పరిగి ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు బాగానే అందిస్తున్నాం. మందుల కొరత ఏమీ లేదు. రోగులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నాం. పూర్తిస్థాయిలో సిబ్బంది ఉన్నారు. ఇక్కడ నార్మల్; సీజేరియన్ ప్రసవాలు కూడా చేస్తున్నారు. ప్రమాదకరంగా, అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప ఇతర ఆసుపత్రులకు సిఫారసు చేయడం లేదు.

- డాక్టర్ రాజశేఖర్, పరిగి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్

ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం

ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో జ్వరాలు పెరిగే అవకాశాలుంటాయి. ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు, డ్రైడే.. ఫ్రైడే చేపడుతున్నాం. జ్వర సర్వే సైతం ప్రారంభించాం. ప్రతి పీహెచ్‌సీలో అనునిత్యం వైద్య శిబిరాలను కొనసాగిస్తున్నాం.

- రఘునాథస్వామి, జిల్లా వైద్యాధికారి


సమావేశంలో మాట్లాడుతున్న బద్యానాథ్ చౌహాన్

సారా తయారీ, సామగ్రిని విక్రయిస్తే కఠిన చర్యలు

ఆమనగల్లు, జూలై 31: నాటుసారా తయారీ, సామగ్రిని విక్రయించొద్దని, ప్రభుత్వం నాటుసారా నిరోధానికి కఠిన చర్యలు తీసుకుంటుందని ఆమనగల్లు ఎక్సైజ్‌సీఐ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఆమనగల్లు ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం వ్యాపారస్థులు, కిరాణ దుకాణ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సారా రహిత తెలంగాణగా రాష్ట్రాన్ని నిలుపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సారా ను అరికట్టడానికి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున దాడులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యాపారులు నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం, నవసాగ్రహం, పటిక, ఇప్పపువ్వు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దుకాణాలలో అట్టి వస్తువులు నిల్వ ఉంచితే కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ట్రాన్స్‌పోర్ట్ వాహనాలపై కూడా నిఘా ఉంచినట్లు తెలిపారు. ఇటీవల పలువురిని ఆమనగల్లు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు. కండె పాండు రంగయ్య, రామ్మోహన్, లక్ష్మయ్య, సురేశ్, రవి, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

షాబాద్, జూలై 31 : సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం మండలం చిన్నసోలిపేట్ గ్రామానికి చెందిన చరిత వైద్య ఖర్చుల చికిత్స నిమిత్తం మంజూరైన రూ.2లక్షల 50వేల సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాంచంద్రారెడ్డి, మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో మేడ్చల్ విద్యార్థి ప్రతిభ


ఆదిత్యయాదవ్

మేడ్చల్ టౌన్, జూలై 31: రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో మేడ్చల్‌లోని న్యూ లిటిల్ లిల్లీ పాఠశాల విద్యార్థి బౌలింగ్‌లో ప్రతిభను చూపాడు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఏ-2 డివిజన్ లీగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో విద్యార్థి ఆదిత్యయాదవ్ విజయనగర్ టీం తరపున అద్భుతంగా బౌలింగ్ చేసి ఆరు వికెట్లు పడగొట్టి జట్టు విజయానికి కృషిచేశాడు. ఆదిత్యను క్రికెట్ కోచ్‌లు మన్సూర్, బుచ్చిబాబు, ప్రశాంత్ ఉపాధ్యాయులు అభినందించారు.

చింతకుంటపల్లి రెవెన్యూ నక్ష సమస్యను ప్రభుత్వం పరిశీలించాలి

శాసన మండలిలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

కేశంపేట, జూలై 31: మండలంలోని చింతకుంటపల్లి గ్రామ రెవెన్యూ నక్ష (మ్యాప్) సమస్యను ప్రభుత్వం పరిశీలించాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి కోరారు. బుధవారం శాసన మండలి సమావేశంలో చింతకుంటపల్లి గ్రామ సమస్యను ఎమ్మెల్సీ ప్రస్తావించారు. గ్రామానికి మ్యాప్ లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మ్యాప్‌లేక పోవడంతో సరిహద్దు పంచాయతీలు పెరిగిపోయాయని, గ్రామ నక్ష సమస్యను పరిష్కరించాలని కోరారు. కాగా, తమ గ్రామ సమస్యను శాసన మండలిలో ప్రస్తావించినందుకు గ్రామస్తులు రమేష్ యాదవ్, శ్రీనివాస్, పారేశ్ యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. త్వరగా నక్ష సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని వారు కోరారు.

ఉచిత విద్య, వైద్యం అందించాలి

- సీపీఎం రాష్ట్ర నాయకుడు మిరియం వెంకటేశ్వర్లు
- ముగిసిన సీపీఎం శిక్షణా తరగతులు


మాట్లాడుతున్న మిరియం వెంకటేశ్వర్లు

నందిగామ, జూలై 31: దేశంలో ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రభుత్వాలు ఉచిత విద్య, వైద్యం అందించాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు మిరియం వెంకటేశ్వర్లు కోరారు. సీపీఎం రంగారెడ్డి జిల్లా శిక్షణా తరగతుల్లో భాగంగా చివరిరోజు బుధవారం నందిగామ మండల పరిధిలోని ఈదులపల్లి శివారులో గల కాకా గెస్ట్‌హౌస్‌లో జరిగిన కార్యక్రమానికి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దేశంలో పైసలు ఉంటేనే ప్రైవేటు వైద్యం, విద్య దొరుకుతుందని, అవి నేడు సామాన్య ప్రజలకు అందని ద్రాక్షలా మారాయన్నారు. ప్రభుత్వాలు ధనిక దేశాలను ఆదర్శంగా తీసుకుని.. అవి అమలు చేస్తున్న విధానాలను మన దేశంలో అమలు చేయాలన్నారు. భారత్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాలకు ప్రజలు సహకరించాలని కోరారు. మూడు రోజులుగా జరిగిన శిక్షణ తరగతులు బుధవారం ముగిసాయి. కార్యక్రమంలో సీపీఎం నాయకులు, భాస్కర్, రాజు, సామ్యేల్, చంద్రమోహన్, జగదీష్, యాదయ్య, శోభన్, కవిత, నర్సిరెడ్డి, కొంగరి నర్సింలు, పద్మారెడ్డి, దేవేందర్ రుద్ర, యాదగిరి, రాంచందర్, అంజయ్య, శ్రీను నాయక్, ఈశ్వర్, కుర్మయ్య, వెంకటరమణ, మహమ్మద్ బాబు, లక్ష్మి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సందీప్ శాండిల్య

దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

శంకర్‌పల్లి, జూలై 31: ఆరోగ్యకరమైన భారతదేశ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్, అదనపు డీజీపీ సందీప్ శాండిల్య తెలిపారు. కొండాకల్ గ్రామంలోని ఇండస్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో బుధవారం మత్తు పదార్థాల అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. మత్తు పదార్థాలను అలవాటు చేసుకుంటే జీవితాలు చిత్తవుతాయని, చదువుపై దృష్టిపెట్టి క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. మత్తు పదార్థాలతో ఆరోగ్యం పాడవ్వడంతో పాటు కేసుల్లో ఇరుక్కుని జీవితం నాశనమవుతుందని వివరించారు. మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా, తమ జీవితాలను ఉజ్వలంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రణాళికతో ముందకు సాగాలని సూచించారు. చెడు అలవాట్లు, సహవాసాలకు దూరంగా ఉండి, విద్యార్థులు లక్ష్యంపై దృష్టి పెట్టాలని, మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదిగేందుకు ప్రయత్నించాలని కోరారు. తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా, ఉపాధ్యాయుల బోధనలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నార్కోటిక్స్ డీఎస్పీ ధర్మారెడ్డి, సీఐ గోపి, మోకిల సీఐ వీరబాబు, ఎస్సై కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మహిళలు హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి వెంకటేశ్వరమ్మ

వికారాబాద్, జూలై 31: ప్రతీ మహిళ తమ హక్కులు, చట్టాల గురించి అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి వెంకటేశ్వరమ్మ అన్నారు. బుధవారం సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. మహిళలు, యువతులు ప్రభుత్వ పరంగా, రాజ్యాంగ బద్ధంగా తమకు ఏయే సదుపాయాలు, సౌకర్యాలు ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. చట్టాలపై అవగాహన పెంపొందించుకుని సమాజంలో మార్పు తీసుకువచ్చే దిశగా ముందుకు సాగాలని సూచించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యాయవాది వెంకటేష్ మాట్లాడుతూ.. గృహహింస, డీవీసీ-2005 యాక్ట్, వరకట్న హత్యలు, పోక్సో, ఎంసీ 125సీఆర్‌పీసీ తదితర అంశాల గురించి వివరించారు. సఖి సీఈవో యశోద మాట్లాడుతూ.. సఖి ఆధ్వర్యంలో ఐదు రకాల సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కౌన్సిలింగ్, న్యాయ సేవలు, వైద్య సదుపాయం, వసతి సౌకర్యం, పోలీసుల సహకారం, వాహనసదుపాయం వంటి సేవలను సఖి అందిస్తోందని తెలిపారు. సహాయం అవసరమైన మహిళలు, యువతులు ఏ సమయంలోనైనా టోల్‌ఫ్రీ నంబర్ 181కు కాల్‌చేసి సహాయం పొందొచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఫైనాన్షియల్ లిటరసీ జెండర్ స్పెషలిస్ట్, అంగన్‌వాడీ, మెడికల్ విభాగాల బాధ్యులు, సఖి సిబ్బంది, రాజీవ్ గృహకల్ప మహిళలు పాల్గొన్నారు.


మునిసిపల్ సమావేశంలో చర్చిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్, కౌన్సిలర్లు

ఘట్‌కేసర్‌లో రూ.22లక్షల పనులకు తీర్మానం

చైర్‌పర్సన్, కమిషనర్ల ఒంటెత్తు పోకడలపై కౌన్సిలర్ నిరసన

ఘట్‌కేసర్, జూలై 31: ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో వివిధ పనులకు రూ.22లక్షలు వెచ్చించాలని కౌన్సిల్‌లో తీర్మానించారు. బుధవారం చైర్‌పర్సన్ పావనిజంగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పరికరాలను కొనుగోలుకు తీర్మానించారు. పన్నుల వసూళ్లకు వినియోగించే యంత్రాలకు రూ.7లక్షలు, శానిటేషన్ వాహనాలకు జీపీఎస్ ఏర్పాటుకు రూ.3లక్షలు, బయోమెట్రిక్ యంత్రాలకు రూ.2లక్షలు, శానిటేషన్ నిర్వహణకు రూ.8లక్షలు, మరి కొంత మొత్తం ఇతర ఖర్చులకు కేటాయిస్తూ తీర్మానం చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా చైర్‌పర్సన్ పావని, కమిషనర్ సాబెర్‌అలీ నిధుల కేటాయింపుల్లో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని 12వ వార్డు కౌన్సిలర్ పద్మారావు ఆగ్రహం వ్యక్తం చేశాడు. సమస్యలపై ఎన్నిసార్లు వివరించినా తన వార్డుకు నిధులు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ ఎజెండా పత్రాలను టేబుల్‌పై విసిరి సమావేశం నుంచి వెళ్లిపోయారు. మురుగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటే హెచ్ఎండీఏ లేఅవుట్‌లో వెంచర్ నిర్వాహకుడు చేయాల్సిన పనికి మున్సిపాలిటీ నిధులు ఎందుకు కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. ఎజెండా తయారీపై సభ్యులందరికీ ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అర్హులందరికీ రుణాలివ్వాలి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్, జూలై 31(ఆంధ్రజ్యోతి): లక్ష్యాలకనుగుణంగా బ్యాంకర్లు అర్హులందరికీ రుణాలు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో డీసీసీ, డీఎల్‌ఆర్సీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చేతి వృత్తుల వారికి పీఎం విశ్వకర్మ పథకం కింద ఆర్థికసాయం అందించాలన్నారు. దరఖాస్తుదారులు ఆధార్, రేషన్ కార్డులు జత చేసి గ్రామ పంచాయతీలలో ఇవ్వాలన్నారు. జిల్లా స్థాయిలో దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు కార్డు అందజేస్తారన్నారు. గుర్తింపు కార్డు పొందిన వారికి అవసరమైన ఉపకరణాలు పీఎం విశ్వకర్మ స్కీం ద్వారా మొదటి విడతగా రూ.50వేలు, 2, 3వ విడతల్లో లక్ష, రెండు లక్షలు ఇస్తారన్నారు. లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకర్లు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలన్నారు. మేడ్చల్ జిల్లాలో యువతకు ఉన్నత విద్యకు ఎక్కువ శాతం రుణాలు, రైతులకు పంట రుణాలు, టర్మ్ లోన్‌లు, వ్యవసాయ అనుబంధ రుణాలు ఇవ్వాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ , పరిశ్రమలు, డీఆర్‌డీఓ తదితర శాఖల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు ఉపాధి యూనిట్ల స్థాపన చిన్న, మధ్య తరహా, విద్య, గృహ నిర్మాణ, తదితర రంగాలకు పేద లబ్ధిదారులకు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం శ్రీలక్ష్మి, శ్రావ్య, కెనరా బ్యాంకు డీజీఎం, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, ఆర్బీఐ అధికారి పల్లవి, నాబార్డ్ డీడీఎం పి.అఖిల్, కృష్ణకాంత్‌రాయ్, జీఎండిఐసి రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, జిల్లా వ్యవసాయాధికారి మేరీ రేఖా, ఉద్యానవ అధికారి, బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.



ఏవోకు వినతిపత్రం ఇస్తున్న అంజి, నాయకులు

షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

కడ్తాల్, జూలై 31: రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలని బీఆర్ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకుడు కంబాలపల్లి అంజి కోరారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ విషయంలో స్పష్టత లేక రైతులు ఆందోళనకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఈ మేరకు బుధవారం కడ్తాల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో శ్రీలతను పలువురు మండల నాయకులతో కలిసి అంజి వినతిపత్రం అందజేశారు. అర్హులందరికీ ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. వినతి పత్రం అందజేసినవారిలో నాయకులు క్యామ వెంకటయ్య, సిద్దిగారి వెంకటేశ్, లచ్యనాయక్, కొప్పు కృష్ణ, కంబాలపల్లి రాములు, రాజు, బబ్లు, తదితరులున్నారు.

వైభవంగా బోనాలు

● గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పణ

కేశంపేట, జూలై 31: మండల పరిధిలోని సంగెం గ్రామంలో బుధవారం పోచమ్మ బోనాలను జరుపుకున్నారు. గ్రామస్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవంలో మురళీధర్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాలస్వామి, శ్రీనివాస్, ఇబ్రహీం, వేణుగోపాలాచారి, కృష్ణ యాదవ్, భగవత్ రెడ్డి, బుర్ర వెంకటేష్ గౌడ్, యాదగిరి గౌడ్, నవీన్, యాదగిరి, చౌడం శ్రీనివాస్, వంశీగౌడ్ తదితరులున్నారు.

చేవెళ్ల : చేవెళ్ల మండల పరిధిలోని తంగడ్‌పల్లి గ్రామంలో ఆషాడం బోనాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా గ్రామస్తులు ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామంలో సందడి సందడిగా నెలకొన్నంది. బోనాల ఊరేగింపు సందర్భంగా పోతురాజుల విన్యాసం, శివసత్తుల పూనకాలతో కన్నులపండువగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని ఆలయంలో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మొయినాబాద్ : మండలంలో బోనాల ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈమేరకు బుధవారం మండలంలోని కేతిరెడ్డిపల్లి, పెద్దమంగళారం గ్రామాల్లో దుర్గమ్మ, పోచమ్మకు బోనాలు సమర్పించారు. ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలకు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, తొట్టెల ఊరేగింపులతో ఉత్సవాలు కనులపండువగా జరిగాయి. కార్యక్రమంలో గ్రామపెద్దలు యువకులు పాల్గొన్నారు.



చేవెళ్ల : తంగడ్‌పల్లి గ్రామంలో బోనాల ఊరేగింపు



మొయినాబాద్ : దుర్గమ్మ ఆలయానికి బోనాలతో తరలిన కేతిరెడ్డిపల్లి గ్రామస్తులు

మొక్కలు నాటి సంరక్షించాలి



షాబాద్ : మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే యాదయ్య, మధుసూదన్‌రెడ్డి

షాబాద్, జూలై 31 : ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ సమీపంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కావలి చంద్రశేఖర్‌లతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీఒక్కరు ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలన్నారు. ఎంపీడీవో అపర్ణ, ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి, ఎస్సై నవీన్‌రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో వీరాసింగ్, మాజీ సర్పంచులు జనార్దన్‌రెడ్డి, ఖాజామియాపటేల్, రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు జయమ్మ వెంకట్‌రెడ్డి, మల్లేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కేశంపేట : మొక్కలు నాటి నీరు పోస్తున్న ప్రత్యేకాధికారి రాజారత్నం



ఆమనగల్లు : శెట్టిపల్లిలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో కుసుమ మాధురి

ఆమనగల్లు : వనమహోత్సవంలో భాగంగా ఆమనగల్లు మండలంలో 78వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. శెట్టిపల్లి, సీతారామ్‌నగర్ తండాల్లో పర్యటించారు. అభివృద్ధి పనులు, నర్సరీలను, మొక్కలు నాటేందుకు ఎంపిక చేసిన స్థలాలను పరిశీలించారు. శెట్టిపల్లి పీర్లగుట్టపై వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుట్టపై 2500 మొక్కలు నాటాలని ఈజీఎస్ క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. ఏపీవో మాధవరెడ్డి, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి : మొక్కలు నాటి పర్యావరణ హితానికి పాటు పడాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. జన్వాడలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ శంకర్‌పల్లి మండలంలో ఇప్పటి వరకు తొంభై వేల మూడు వందల గుంతలు తీసి, 80,100 వంద మొక్కలు నాటడం జరిగిందన్నారు.

కేశంపేట : వనమహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని మండల ప్రత్యేకాధికారి, ఏడీఏ రాజారత్నం సూచించారు. అల్వాల గ్రామంలో మొక్కలు నాటారు. అలాగే పాటిగడ్డ సమీపంలోని కేజీబీవీని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. కూరగాయలు, నిత్యావసర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాకులకు సూచించారు. మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి, ఏపీఎం భగవంతు, ఏపీవో అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరికి చదువు ఎంతో అవసరం



కేజీబీవీ విద్యార్థులతో పాల్గొన్న కేఎల్లార్

మహేశ్వరం, జూలై 31 : ప్రతీ మనిషి జీవించడానికి రంగం ఏదైనా దినదినాభివృద్ధి చెందాలంటే చదువు ఎంతో అవసరమని మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ తెలిపారు. బుధవారం మండలంలోని కేజీబీవీలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య ప్రాముఖ్యతపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివితే.. ఏ రంగంలోనైనా జీవితంలో స్థిరపడే అవకాశాలు ఉన్నాయన్నారు. చిన్నప్పటినుంచే చదువుపై దృష్టి సారించాలన్నారు. లీడ్ ఫౌండేషన్ ద్వారా కొన్ని సంవత్సరాలుగా అనేక ప్రభుత్వ పాఠశాలల్లో సేవలందించామన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

● కాంగ్రెస్ సీనియర్ నేత దేప భాస్కర్‌రెడ్డి

మహేశ్వరం, జూలై 31 : ఫార్మాసిటీకి చెందిన భూముల్లో నేడు(గురువారం) నిర్వహించే స్కిల్ యూనివర్సిటీ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మహేశ్వరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్కిల్ యూనివర్సిటీ శంకుస్థాపన కార్యక్రమానికి సీఎంతోపాటు శాఖల మంత్రులు, పార్టీ ముఖ్యనాయకులు హాజరవుతున్నారని చెప్పారు.

పెండింగ్ బిల్లుల విడుదలకై రేపు సచివాలయం ఎదుట నిరసన దీక్ష

కడ్తాల్, జూలై 31: బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లుల కోసం రేపు(శుక్రవారం) సచివాలయం ఎదుట రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపడుతున్నట్లు సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి తెలిపారు. పెండింగ్ బిల్లులకు సంబంధించి రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా స్పందించక పోవడాన్ని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. గాంధేయ మార్గంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి రాష్ట్రంలోని తాజా మాజీ సర్పంచ్‌లంతా హాజరుకావాలని కోరారు.

తాగునీరు కలుషితం కానివ్వద్దు



యాచారంలో మామిడితోటను పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

యాచారం, జూలై 31 : వర్షాకాలంలో తాగునీటి పైప్‌లైన్ లీక్ కాకుండా చర్యలు తీసుకోవాలి, తాగు నీరు కలుషితమైతే అతిసార, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదముందని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకొని వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటించాలని ఆదేశించారు. యాచారం, కేస్లీతండా, నల్లవెల్లిలో పర్యటించి డంపింగ్‌యార్డులను పరిశీలించారు. రోడ్ల వెంట మొక్కలు నాటించాలని సూచించారు.

అక్రమ అరెస్టులకు భయపడం

చేవెళ్ల, జూలై 31 : అక్రమ అరెస్టులకు బీజేపీ నాయకులు ఎప్పుడూ భయపడరని మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణగౌడ్ అన్నారు. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు నిరసనగా మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న కావ్యకృష్ణగౌడ్‌ను చేవెళ్ల పోలీసులు గృహ నిర్బంధం చేశారు. అనంతరం ఆమెను చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఎల్ఈడీ బల్బులు సమకూర్చిన మంత్రి వెంకటరెడ్డి

యాచారం, జూలై 31 : యాచారం మండలంలోని తాటిపర్తి, కొత్తపల్లి గ్రామాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం ఎల్ఈడీ బల్బులను ఇప్పించారు. కాగా, గతంలో ఆయన ఎంపీగా ఉన్న సమయంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు ఇచ్చిన హామీ మేరకు బుధవారం వెంకటరెడ్డి ఎల్ఈడీ బల్బులను ఇప్పించారు. ఈ సందర్భంగా మంత్రి చేసిన సాయానికి అభినందనలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు తెలియజేశారు.

విద్యాభివృద్ధికి పెద్దపీట

షాద్‌నగర్ రూరల్, జూలై 31: విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద ఉన్నత పాఠశాలలో రూ.22 లక్షలతో చేపట్టనున్న ప్రహరీ నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే రూ.లక్షా 11వేల విరాళం ప్రకటించారు. దాతలు బీఎంబీ రాజు రూ.51వేలు, తవుడు వెంకటేషం, నారాయణ రెడ్డి చెరో రూ.51వేల విరాళం ప్రకటించారు.



ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

హక్కుల సాధనకు సంఘటితంగా ముందుకు సాగాలి

కడ్తాల్, జూలై 31: గిరిజన జాతి ప్రజలంతా సంఘటితంగా ముందుకు సాగి ఐక్యతను చాటాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్ పిలుపునిచ్చారు. హక్కుల సాధన, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. మైసిగండి గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం గిరిజనుల హక్కుల సాధన, జాతి ఐక్యత, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణపై జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు శంకర్‌నాయక్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సంజీవ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కన్వీనర్ సైద నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో గిరిజనుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. సంజీవ్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ చూపిన మార్గాన్ని అనుసరించి గిరిజనులంతా ముందుకు సాగాలన్నారు. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, ఉపాధ్యక్షుడు కోట్యనాయక్, మాజీ ఎంపీపీ కమ్లీమోత్యనాయక్, నాయకులు బీచ్యనాయక్, బిక్కునాయక్, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి

ఆమనగల్లు, జూలై 31: సీఎం రేవంత్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పట్ల ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, మాడ్గుల మండలాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. అభివృద్ధి పనులకు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించాలని కోరారు. కొల్కులపల్లి గ్రామంలో పాఠశాల అభివృద్ధికి, షాపింగ్ కాంప్లెక్స్, రాజీవ్ నగర్ తండాకు బీటీ రోడ్డు నిర్మాణానికి, పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఆమనగల్లు మాజీ మార్కెట్ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి వినతి పత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు.



ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతి పత్రం ఇస్తున్న కిషన్‌రెడ్డి

సంక్షిప్తంగా..

శంషాబాద్ : తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, పింఛన్లు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మున్సిపల్ ఉపాధ్యక్షుడు హనుమంతు అన్నారు. మరో ఉద్యమకారుడు రాజేందర్‌తో కలసి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యమకారులకు ఇంటి స్థలంతో పాటు పింఛన్ ఇస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విషయం గుర్తుచేశారు.

చేవెళ్ల : చన్వెల్లి ప్రభుత్వ పాఠశాలలో 1991-96 బ్యాచ్ టెన్త్ బ్యాచ్‌మేట్స్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి టీచర్లను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ రోజంతా సంతోషంగా గడిపారు.

తలకొండపల్లి : విద్య, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గట్టిప్పలపల్లిలో శ్రీనునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం ఉపాధి పథకాన్ని ప్రారంభించారు.

చేవెళ్ల : చేవెళ్ల గ్రామాభివృద్ధిలో ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శి కీలక పాత్ర పోషించారని చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల గ్రామ ప్రజలకు ఐదేళ్ల పాటు సేవలందించిన పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు సున్నపు వసంతం, గుండాల రాములు తదితరులకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించి సత్కరించారు. నూతన పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన రాఘవేందర్‌కు స్వాగతం పలికి సన్మానించారు.

యాచారం : మాల్‌లో పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్‌గా కరుణాకర్ రైతులకు అందించిన సేవలు అభినందనీయమని మదర్‌డైరీ ఎండీ బి.కృష్ణ వెల్లడించారు. కరుణాకర్ బదిలీకావడంతో బుధవారం మండలంలోని వివిధ గ్రామాల రైతులతో పాటు ఎండీ మేనేజర్‌ను సత్కరించారు.

మాడ్గుల : రెండు లక్షల రుణమాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్‌రెడ్డి చిత్రపటానికి అందుగుల గ్రామంలో మాజీ సర్పంచ్ జయలక్ష్మీ రాజు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. రమణంపల్లి రమేష్, చెన్నయ్య తదితరులున్నారు.

ఆమనగల్లు : నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేట సమీపంలో నేడు(గురువారం) సీఎం యూనివర్సిటీ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తారని, అనంతరం నిర్వహించే బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువతీయువకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తలకొండపల్లి : పదవీ విరమణ పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులు సమాజ సేవకు పునరంకిత కావాలని మాజీ ఎంపీపీ లు నిర్మలశ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ యాదవ్‌లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేసి పదవి విరమణ పొందుతున్న శ్యామ్ సుందర్ రావును సన్మానించారు.

ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా పసుల లక్ష్మారెడ్డి ప్రమాణస్వీకారం



అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న లక్ష్మారెడ్డి, మహేశ్, నర్సింహ

ఆమనగల్లు, జూలై 31: ఆమనగల్లు లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం, క్లబ్ 39వ ఆవిర్భావ దినోత్సవం శనివారం అట్టహాసంగా నిర్వహించారు. వెల్దండ మండల సమీపంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్లు రాజుగోపాల్ రెడ్డి, జి.చెన్నకిషన్ రెడ్డి, జూలూరి రమేశ్ బాబు, సందడి నరేందర్ రెడ్డి, మాజీ వైస్ గవర్నర్ మహేందర్ కుమార్ రెడ్డి, రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను, జోన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . లయన్స్‌క్లబ్ అధ్యక్షునిగా పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శిగా దోనాదుల మహేశ్, కోశాధికారిగా గుజ్జరి నర్సింహ, ఉపాధ్యక్షులుగా గోవర్ధన్‌రెడ్డి, ఎం. రాంరెడ్డి, పి. వెంకట్‌రెడ్డి, సంయుక్తకార్యదర్శిగా ఎంగళి బాలకృష్ణ, పీఆర్‌ఓ గా ఎం.ఏ పాష , టేమర్‌గా బండెల రామచంద్రారెడ్డి, టైల్ ట్విస్టర్‌గా మోహన్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ ముఖ్య సలహాదారులుగా యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, సంపత్‌కుమార్, చంద్రశేఖర్, కరుణాకర్‌రెడ్డి, అంజయ్య, సునంద, భిక్షపతి, సత్యం, చంద్రకాంత్ రెడ్డి, రవికుమార్, సురేందర్‌రెడ్డి, లియోక్లబ్ అధ్యక్షునిగా ఎగిరిశెట్టి తరుణ్, కార్యదర్శిగా ధర్మేందర్, కోశాధికారిగా చింటులచే రాజగోపాల్‌రెడ్డి ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేయించారు.

సేవా కార్యక్రమాలను విస్తరించాలి



మాట్లాడుతున్న మహేంద్రకుమార్‌రెడ్డి

షాద్‌నగర్ అర్బన్, జూలై 31: గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను విస్తరించాలని క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ లయన్ డాక్టర్ జి.మహేందర్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. షాద్‌నగర్ బుగ్గారెడ్డి గార్డెన్‌లో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ టౌన్, లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ సేవా సంకల్ప్ ఇన్సిస్టాలేషన్ కార్యక్రమం జరిగింది. లయన్ డి.శరత్‌చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జి. మహేంద్రకుమార్‌రెడ్డి నూతన కమిటీలచే ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్త సభ్యులను చేర్చుకున్నారు. ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్‌లు పల్లె ప్రజల్లో చైతన్యం తీసుకువస్తూ, వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. కార్యక్రమానికి మాస్టర్ ఆఫ్ సెర్మనీగా లయన్ కె.మధన్‌మోహన్‌రెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో ఆర్‌సి టి. శ్రీను, జడ్‌సి జి. రమేష్, డీసీలు ఎ.అమరేందర్‌రెడ్డి, ఎ.మనోహర్‌రెడ్డి, సి.మహేందర్‌రెడ్డి, ఎం.సాయికృష్ణ, కె.సుధాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ టౌన్ అధ్యక్షుడు కె.సందీప్, కార్యదర్శి బి.అశ్విన్ పటేల్, కోశాధికారి డాక్టర్ రెడ్యానాయక్, లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ సంకల్ప్ అధ్యక్షుడు బి.రామకృష్ణారెడ్డి, కార్యదర్శి ఎ.లక్ష్మీపతిరెడ్డి, కోశాధికారి బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

షాద్‌నగర్ అర్బన్, జూలై 31: అనారోగ్యంతో మృతి చెందిన తోటి కారు మెకానిక్ శివ కుటుంబానికి పలువురు రూ.లక్షా 20వేల ఆర్థిక సాయం చేశారు. ఫరూఖ్‌నగర్ గ్రామానికి చెందిన శివ అనే కారు మెకానిక్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. శివ కుటుంబాన్ని ఆదుకోవాలన్న సంకల్పంతో తోటి మెకానిక్‌లు కలిసి బుధవారం మృతుడి తల్లిదండ్రులకు ఆర్థికసాయం చేశారు. నాయకులు శ్రవణ్ కుమార్, ప్రవీణ్‌గౌడ్, హర్షవర్ధన్‌రెడ్డి, తదితరులున్నారు.

క్రైం కార్నర్

కుటుంబ కలహాలతో రైలుకింద పడి యువకుడి ఆత్మహత్య

షాద్‌నగర్ రూరల్, జూలై 31: కుటుంబ కలహాలతో రైలుకింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన షాద్‌నగర్ రైల్వేస్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ మల్లేశ్వర్ కథనం ప్రకారం వికారబాద్ మండలం చింతలపల్లికి చెందిన శివకుమార్ హైదరాబాద్‌లోని ఓ హోటల్లో పనిచేస్తూ భార్యాపిల్లలతో కలిసి అక్కడే ఉంటున్నాడు. కొన్నిరోజుల క్రితం అతడిని హోటల్ యాజమాన్యం పనిలో నుంచి తీసి వేయడంతో ఇంటి దగ్గరే ఉండటంతో కుటుంబ గడవడం ఇబ్బందిగా మారింది. ఏదైనా పని చేయాలని భార్యా తరచూ అతడితో చెబుతుండటంతో ఆదివారం షాబాద్‌లో ఉన్న తన సోదరి(అక్క) వద్దకు వెళ్లాడు. మంగళవారం రాత్రి షాద్‌నగర్‌లో ఉన్న సోదరుడు(అన్న) రాజు దగ్గరకు వెళ్తున్నానని అక్కకు చెప్పాడు. అదే రోజు రాత్రి షాద్‌నగర్‌లో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు శవకుమార్ భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ మల్లేశ్వర్ తెలిపారు.

ఫుడ్‌కోర్టులో మద్యం విక్రయం.. ఇద్దరిపై కేసు

శంకర్‌పల్లి, జూలై 31: ఫుడ్‌కోర్టులో మద్యం అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను మోకిల పోలీసులు బుధవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. మోకిల ఎస్సై కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. మోకిల గ్రామంలోని కేకే ఫుడ్‌కోర్టులో మోకిల తండాకు చెందిన రాజు, ఒడిషాకు చెందిన ప్రశాంత్‌లు మద్యం అమ్ముతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. తనిఖీలు నిర్వహించగా సుమారు రూ.30వేల విలువగల 56 బాటిళ్ల మద్యం పట్టుబడింది. నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్ముతున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

తలకొండపల్లి/షాద్‌నగర్ అర్బన్, జూలై 31: కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు ఆగస్టు 5వ తేదీ వరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని తలకొండపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి రాజు కోరారు. రాంపూర్ రైతు వేదికలో బుధవారం రైతుబీమా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. అలాగే రైతుబీమా కోసం అర్హత కలిగిన రైతులు ఆగస్టు 5లోపు దరఖాస్తు చేసుకోవాలని ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయాధికారి నిషాంత్‌కుమార్ కోరారు. 18 నుంచి 59 సంవత్సరాల లోపు వయస్సున్నవారు పట్టాదారు పాసుబుక్, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్ కార్డుల జిరాక్స్‌లు ఏఈవోను కలిసి దరఖాస్తులు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ రాఘవేందర్‌రెడ్డి

ఆదిభట్ల, జూలై 31 : టెక్నాలజీని పరిమితికి మించి వినియోగిస్తే ఆన్‌లైన్ ఫ్రాడ్స్ లాంటి అనర్థాలకు దారితీస్తుందని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదిభట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాదర్‌గుల్ శ్రీ వంశీధర్ స్కూల్లో బుధవారం సైబర్ క్రైమ్, డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే అనర్థాలపై స్కూలు విద్యార్థులు, స్టాఫ్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ టెక్నాలజీని ఎంత వరకు వినియోగించాలో అంతే ఉపయోగించాలని పరిమితి మించితే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్‌లో జరిగే నేరాలపై ప్రతీ వ్యక్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే 1930కు కాల్‌చేసి సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం జరిగితే పాఠశాల యాజమాన్యం పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎస్సై రాజు, సైబర్ వారియర్ నేనావత్ శారద, శ్రీవంశీధర్, డీన్ గోద లక్ష్మి, ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దు



రౌడీ షీటర్లతో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్

షాద్‌నగర్ రూరల్, జూలై 31: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, ఎవరైనా మితిమీరి అతిక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎలికట్ట, మొగిలిగిద్ద గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఇతర రాష్ట్రాల నుంచి బతుకుదెరువు కోసం వచ్చిన కార్మికుల పూర్తి సమాచారం తమ వద్ద ఉంచుకోవాలని తెలిపారు. అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాలపై పోలీసుల నిఘా ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. రౌడీ షీటర్లుగా నమోదైన వారికి బుధవారం పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. మారిన మనుషులుగా సమాజంలో మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం

షాబాద్, జూలై 31 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ముద్దెంగూడ గ్రామపంచాయితీ అనుబంధ గ్రామం ఎర్రోనిగూడకు బీటీ రోడ్డు వేయాలని గ్రామస్థుల చిరకాల కోరిక. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రోడ్డు వేస్తామని మధుసూదన్‌రెడ్డి ఎన్నికల సమయంలో గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈమేరకు బుధవారం గ్రామస్థులను కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా మంత్రితో మాట్లాడి త్వరలోనే గ్రామానికి రోడ్డు వేయిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ముద్దెంగూడ మాజీ సర్పంచ్ కుర్వ జయమ్మనుదర్శన్, మాజీఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి, గ్రామస్థులు మల్లారెడ్డి, రఘురాంరెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, ఖాజామియాపటేల్, రవీందర్‌నాయక్, పొన్న జయమ్మవెంకట్‌రెడ్డి, మల్లేష్, నాయకులు చేవెళ్ల స్వామి, సుభాష్‌రెడ్డి, రాఘవేందర్, సంజీవరెడ్డి, కిషోర్, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి చైర్మన్ల ప్రమాణ స్వీకారం



మండలితో కొందుర్గు గ్రామస్థులు

కొందుర్గు, జూలై 31: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయం, మండల పరిధిలోని చెర్కుపల్లి శ్రీ వేంకటేశ్వరాలయం నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ల ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి చైర్మన్‌గా చేవెళ్ల కృష్ణయ్య, సభ్యులుగా బోయ నర్సింహులు, టి.మాధవరెడ్డి, జె.బాల్‌రాజ్, బి.అనిత, అమర్‌లింగం, వేణుగోపాల్, ఎక్స్ అఫీషియో సభ్యులుగా పూజారి రాజేశ్వర్ స్వామిలచే దేవాలయ ఇన్‌చార్జి ఈవో శ్రీనివాస శర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కృష్ణయ్య మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఇందుకోసం గ్రామస్థులందరూ సహకరించాలని కోరారు. అలాగే మండల పరిధిలోని చెర్కుపల్లి శ్రీవేంకటేశ్వరాలయం ధర్మకర్తల మండలి చైర్మన్‌గా బి.జీవన్‌కుమార్, సభ్యులుగా మనుమారి సుశీల, పత్తి యాదగిరి, కుమ్మరి శ్రీనివాస్, టి కృష్ణారెడ్డిలచే దేవాలయ ఇన్‌చార్జి ఈవో శ్రీనివాస శర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.